
వైరా సంతబజార్‌లో నిర్మిస్తున్న ట్యాంకు


కొనసాగుతున్న పైపులైన్ నిర్మాణ పనులు

అమృత్ పథకం అందేదెన్నడో..!

- ఏడాదిగా కొనసాగుతున్న పనులు
- మూడు ట్యాంకుల్లో రెండు నిర్మాణ దశలో..
- మరో ఆరు నెలలకు పైగా సమయం పట్టే అవకాశం

వైరా: పట్టణ జనభా అవసరాలకు అనుగుణంగా తాగు నీరు అందించేందుకు కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ 2.0 పథకం మరింత ఆలస్యం కానుంది. జిల్లాలోని మూడు మున్సిపాలిటీల్లో వైరా, సత్తుపల్లి, మధిర, మున్సిపాలిటీల్లో ఈ పథకం పనులు నత్తనడక సాగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సాగునీటి ట్యాంకులు పైపులైన్ల పనులు తీవ్ర జాప్యం అవుతున్నాయి. మూడు మున్సిపాలిటీల్లో గత ఏడాది పనులు ప్రారంభమైనప్పటికీ ఎక్కడ కూడా 60శాతం పనులు పూర్తి కాలేదు. ఏడాదిలో పూర్తి కావాల్సిన పనులు ఎక్కడ కూడా ఆశించిన స్థాయిలో జరగడం లేదు.

వైరాలో ఇలా..

వైరా మున్సిపాలిటీలో గత ఏడాది ఆగస్టు నెలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అమృత్ 2.0 పనులకు శంకుస్థాపన చేశారు. వైరా మున్సిపాలిటీలో మొత్తం 3 ట్యాంకులకు గానూ సంతబజార్, పల్లిపాడు, ట్యాంకుల నిర్మాణం పనులు జరుగుతున్నాయి. మరో ట్యాంకు నిర్మాణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో నిర్మించేందుకు అధికారులు స్థలాన్ని గుర్తించారు. కానీ అక్కడ నేల పటిష్ఠంగా లేకపోవడంతో మట్టి పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపించారు. నిర్మాణం మాత్రం ప్రారంభం కాలేదు. పైపు లైన్ల నిర్మాణం మొత్తం 24కి


పైపులైన్ నిర్మాణానికి సిద్ధంగా ఉన్న పైపులు

లో మీటర్ల మేర నిర్మాణాలు జరగాల్సి ఉండగా గండగలపాడు, సోమవరం, ప్రాంతాల్లో 7 కిలో మీటర్ల మేర పైపులైను పూర్తయింది. వైరాలో బ్రహ్మణపల్లి, బోడేపూడి కాలనీ, సంతబజార్ ప్రాంతాల్లో పనులు జరుగుతున్నాయి. ఇంటింటికి నల్ల కనెక్షన్లు సుమారు 7వేల ఇళ్లకు కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది.

పంపిణీ సామర్థ్యం పెంచాలి..

రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి వ్యక్తికి రోజుకు 100 లీటర్ల నీటిని అందించాలనే నిబంధన ఉన్నది. మున్సిపాలిటీలో 135 లీటర్ల వరకు ఇవ్వాలనే నిబంధన అమలులో ఉన్నది. మిషన్ భగీరథ పథకం అమలై ఎనిమిదేళ్లు అవుతుంది. అన్ని మున్సిపాలిటీల్లో జనాభా అంచనాకు మించి పెరగడం ప్రస్తుతం మున్సిపాలిటీల్లో రెండు రోజులకు ఒకసారి తాగునీటిని అందిస్తున్నారు. అమృత్ పథకం ద్వారా అయిన తాగునీటి ప్రతిరోజు అందించే ఏర్పాటు చేస్తే పథకం యొక్క ప్రతిఫలం అందరికీ అందినట్లు అవుతుంది.

సత్తుపల్లి, మధిర మున్సిపాలిటీల్లో ఇలా..

జిల్లాలో మధిర, సత్తుపల్లి మున్సిపాలిటీల్లో ట్యాంకుల నిర్మాణం ఆశించిన స్థాయిలో జరగడం లేదు. మధిరలో 100 పడకల ఆస్పత్రి సమీపంలో ట్యాంకు నిర్మాణం పనులు జరుగుతున్నాయి. మరో ట్యాంకు వైరా నదిని ఆనుకోని నిర్మించాల్సి ఉంది. ఇంటింటికి పైపులైను, నల్ల కనెక్షన్ పనులు ప్రారంభం కాలేదు. సత్తుపల్లిలో పైపులైన్ల నిర్మాణం పూర్తి చేశారు. ట్యాంకుల నిర్మాణం జరగాల్సి ఉంది. ఇలా జిల్లాలోని 3 మున్సిపాలిటీల్లో అమృత్ 2.0 పథకం నత్తనడక సాగుతుంది. మరో ఆరు నెలలకు పైగా సమయం పట్టే అవకాశం ఉంది. నిధులు ఉన్న నిర్మాణ పనుల్లో జాప్యం జరగడంపై పలు విమర్శలు వస్తున్నాయి. అధికారులు పనుల్లో వేగం పెంచి మున్సిపాలిటీ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

మున్సిపాలిటీ	వార్డులు	జనాభా	తాగునీరు పంపిణీ (లీటర్లలో)
వైరా	20	37,000	42 లక్షల లీటర్లు
మధిర	22	39,000	52 లక్షల లీటర్లు
సత్తుపల్లి	23	48,000	57 లక్షల లీటర్లు

త్వరగా పూర్తి చేస్తాం..

వైరా మున్సిపాలిటీల్లో అమృత్ 2.0 పథకం పనులు త్వరితగతిన పూర్తి చేస్తాం. మరో ట్యాంకు నిర్మాణానికి కూడా స్థలం పరిశీలించారు. మట్టి నమునా పరీక్ష వచ్చిన వెంటనే 3వ ట్యాంకు నిర్మాణం కూడా పూర్తి చేస్తాం. పనులు వేగంగానే జరుగుతున్నాయి.

– శ్రీమన్య, మున్సిపల్, ఏఈ, వైరా

ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ప్రజాప్రతినిధులు, అధికారులు మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంపొందించేదుకు ఆరోగ్యవంతంగా ఉండేలా ఆల్బెండజోల్‌మాత్రలు తప్పని సరిగా వేయించాలన్నారు. 19 సంవత్సరాల లోపు చిన్నారులకు ఈ మాత్రలు అందించామని, దీంతో పిల్లల శరీరంలోని నులిపురుగులను సంపూర్ణంగా నిర్మూలించడంతో పాటు ఆహారం జీర్ణమై ఆరోగ్యంగా ఉంటారన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


సత్తుపల్లిటౌన్: మాత్రలు వేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ టి.సీతారాం


వైరా: నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్


బోనకల్: కస్తూర్బాగాంధీ పాఠశాలలో..


ఎర్రుపాలెం: మాత్రలు వేస్తున్న ఎంపీడీఓ సురేందర్


సత్తుపల్లిరూరల్: కాకర్లపల్లిలో మాత్రలు వేస్తున్న సూపర్‌వైజర్ శారారాణి


చింతకాని: మాత్రలు వేస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ కరుణాకర్‌రెడ్డి


ముదిగొండ: మాత్రలు మింగిస్తున్న వైద్యాధికారి అరుణాదేవి


కొణిజర్లలో.. వైద్యాధికారి శారద


తల్లాడ: మాత్రలు వేస్తున్న వైద్యాధికారి ప్రత్యూష

ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణ

మధిర: మధిర 17వ వార్డులో ఏర్పాటు చేసిన దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ విగ్రహాన్ని టీడీపీ ఖమ్మం పార్లమెంటరీ అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం సోమవారం ఆవిష్కరించారు. అనంతరం టీడీపీ పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలకు స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. కాగా, తెలంగాణకు నష్టం లేకుండా కరువు ప్రాంతమైన రాయలసీమకు ఉపయోగపడే బనకచర్ల ప్రాజెక్టును బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు రాజకీయ దురుద్దేశంతోనే అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. నాయకులు వేమూరి సునీల్, చేకూరి శేఖర్ బాబు, యలమంచిలి శివ, రావుట్ల సత్యనారాయణ, దోమందుల సామేలు, మార్నేడి పుల్లారావు, వీరమాచినేని నాగ సులోచన పాల్గొన్నారు.

'కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్‌గా ఈసీ'

ఏన్కూరు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ఈసీ ఏజెంట్ అని సీపీఎం మండల కార్యదర్శి డి.నాగేశ్వరావు అన్నారు. మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీహార్లో అక్రమంగా ప్రజాస్వామికంగా 62లక్షల ఓటర్లను రకరకాల పేరుతో తొలగించే ప్రక్రియకు ఈసీ ఒడిగట్టిందన్నారు. బీజేపీ ఓట్లు పడవని భావించిన ప్రతి చోట ఏదో ఒక పేరుతో వాళ్ల ఓట్లను తొలగించే కుట్రకు పాల్పడుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రాములు, శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, రోశయ్య, సాయిలు పాల్గొన్నారు.

వనమహోత్సవం

వైరా: తెలంగాణ–పర్యావరణ పరిరక్షణ పట్ల అంకితభావాన్ని ప్రదర్శిస్తూ ఐటీసీ మిషన్ సునెహ్రాకల(ఎంఎల్‌కే) తన అమలు భాగస్వామి ఆర్డైన్స్ కలసి తెలంగాణ సాషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో సోమవారం వనమహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా 10 స్థానిక జాతులకు చెందిన 250 మొక్కలు నాటారు. కార్యక్రమంలో అనీల్ కుమార్, వెంకటగిరి, రేఖ, ఉషారాణి, చెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే రాగమయి జన్మదిన వేడుకలు


కల్లూరు కళాశీవాడలో విద్యార్థులతో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


తల్లాడలో రక్తదానం చేస్తున్న యువకులు, కాంగ్రెస్ నాయకులు


కల్లూరురూరల్: విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపణీ చేస్తున్న దృశ్యం

కల్లూరు/కల్లూరురూరల్/తల్లాడ: ఎమ్మెల్యే మట్టా రాగమయి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కల్లూరు మున్సిపాలిటీ, కల్లూరురూరల్, తల్లాడ మండలాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు, గ్రామాల్లోని సెంటర్లలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి.. ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్లు, పెన్సిళ్లు, ఇతర సామగ్రి పంపిణీ చేశరాఉ. అదే విధంగా గ్రామాల్లో మొక్కలు నాటారు. తల్లాడ మండల పరిషత్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకుడు రాయల రాము ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా.. పలువురు యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, నాయకులు చందర్ రావు, శ్రీను, సత్యంబాబు, ప్రభాకర్, కృష్ణ, సత్యం బాబు, ఏఎంసీ చైర్మన్ బాగం నీరజాదేవి, యాకూబ్ లీ, ఉస్మాన్, తురాప్ అలీ, దుర్గాప్రసాద్, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, రమేష్, రఘుపతిరెడ్డి, నరసింహారావు, కిషోర్, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

వినతుల వెల్లువ..

● అన్నారుగూడెం ఎస్సీ కాలనీ సమస్యలపై కలెక్టర్‌కు వినతి

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం ఎస్సీ కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. సోమవారం ప్రజావాణిలో బీజేపీ నాయకులు, గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఇళ్ల మధ్యలోంచి సిరిపురం మేజర్ కాల్వ ప్రవహిస్తుండడంతో చిన్న వర్షానికే ఇళ్లల్లోకి నీరుచేరుతుందని కలెక్టర్‌కు విన్నవించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు ఆపతి వెంకటరామారావు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

● అటవీ భూముల రక్షణకు సర్వే చేపట్టాలని అదనపు కలెక్టర్‌కు

సత్తుపల్లిరూరల్: మండలంలోని గంగారంలోని సర్వేనంబర్లు 131, 133, 40లోని అటవీ భూములను రక్షించేందుకు తక్షణం సర్వే చేపట్టాలని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు కోరారు. సోమవారం ఖమ్మంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డిని బీజేపీ బృందం కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, సాలి శివకృష్ణ, విజయ్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

● ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని తహసీల్దార్‌కు..

మధిర: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం మధిర తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించి.. తహసీల్దార్ రాంబాబుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ.. పలు గ్రామాల్లో పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి వాస్తవాలను అధికారులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఆందోళన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఇందిరమ్మ కమిటీలను ప్రజలు ఎన్నుకున్నారా లేక ప్రభు త్వ అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీనా అని ప్రశ్నించారు. అనంతరం తహసీల్దార్ రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నరసింహారావు, సైదులు, రామనర్సయ్య, మురళి, రాధాకష్ణ తదితరులు పాల్గొన్నారు.

● మట్టి మాఫియాను అరికట్టాలని తహసీల్దార్‌కు

ఎర్రుపాలెం: మండలంలోని మట్టి మాఫీయాను అరికట్టాలని కోరుతూ.. సీపీఎం నాయకులు సోమవారం తహసీల్దార్ ఎం.ఉషాశారదకు వినతిపత్రం అందించారు. కొందరు గ్రామాల్లో అక్రమక్వారీల ద్వారా మైనింగ్ అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా మట్టిని తరలిస్తున్నారన్నారు. మండలంలోని ఏ గ్రామాల్లో గ్రావెల్ క్వారీలున్నాయో, ప్రభుత్వానికి వాటిద్వారా ఎంత ఆదాయం వచ్చిందో.. సమాచార హక్కు చట్టం 2025ప్రకారం సమాచారం ఇవ్వాలని కోరారు.

క్లుప్తంగా

జ్వర సర్వే పరిశీలన


సూచనలు చేస్తున్న డీఐఓ చందూనాయక్

తల్లాడ: మండలంలోని బిల్లుపాడులో జ్వర సర్వేను సోమవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ చందూనాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన జ్వరాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. మండల వైద్యాధికారి కె.ప్రత్యూష, హెల్త్ సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లలో గల తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరగోరు బాలికల కోసం ఈ నెల 13, 14 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.రజని సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. బీబీఏ, బీఏ, బీకామ్ కంప్యూటర్స్, బీకామ్ జనరల్, బీఎస్సీ, ఎంపీసీ, ఎంపీసీఎస్, ఎంఎస్‌డీఎస్, బీఎస్సీబీజెడ్‌సీ, ఎంబీజెడ్‌సీ కోర్సుల్లో సీట్లు ఉన్నట్లు తెలిపారు. ఇంటర్‌లో 40శాతం మార్కులు సాధించిన గిరిజన బాలికలు తమ ధృవ పత్రాలతో నేరుగా కళాశాలకు వచ్చి దరకాస్తు చేసుకుని స్పాట్ అడ్మిషన్ పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన బాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గంజాయి సేవిస్తున్న ఐదుగురిపై కేసు

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం శివారు గోపాలపేట రోడ్డులో గంజాయి సేవిస్తున్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు తల్లాడ ఎస్‌ఐ ఎన్.వెంకటకృష్ణ తెలిపారు. ఓ పాత భవనంలో ఆదివారం రాత్రి చేపట్టిన తనిఖీల్లో ఐదుగురిని గుర్తించి రూ.6 వేల విలువైన 60 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఈమేరకు ఆవుల దత్తుకృష్ణ, బెజవాడ అన్వేష్ యాదవ్, తమ్మిశెట్టి నాగబాబును అరెస్ట్ చేయగా కోటి, మురళి పరారయ్యారని తెలిపారు. వీరంతా భద్రాచలం నుంచి గంజాయి తీసుకొచ్చి సొంతానికి ఉపయోగిస్తూనే ఇంకొందరికి విక్రయిస్తున్నారని పేర్కొన్నారు.

దాడి ఘటనలో..

చింతకాని: మండలంలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన ఏడుగురు వ్యక్తులపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కణతాల శ్రీను, నరేష్, అశోక్, పానయ్య, శైలజ, పుష్ప, అనూష ఈనెల 6న గ్రామానికి చెందిన కణతాల మల్లీశ్వరి ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి ఆమెపై దాడి చేశారు. సోమవారం బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై నాగుల్‌మీరా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

వైరా: నియోజవర్గంలోని అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, దీని వలన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతాయని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఐదు మండలస్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలంటే అధికారులు ముఖ్యపాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నివాళి..

ఏన్కూరు: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పూర్ణకంటి మోసా(70) గుండెపోటుతో మృతి చెందగా.. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ మృతదేహానికి పూలమాల వేసినివాళులర్పించారు. మోసా మృతి పార్టీకి తీరని లోటన్నారు. కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వరావు, కృష్ణప్రసాద్, స్వర్ణ నరేందర్, ధర్మారావు, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయండి


మాట్లాడుతున్న లింగాల కమల్ రాజు

మధిర: ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయాలని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు డిమాండ్ చేశారు. సోమవారం బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం శంకుస్థాపన చేసిన జవహర్ ప్రాజెక్టులోకి నీళ్లు రావాలంటే సీతారామ ప్రాజెక్టను పూర్తి చేస్తేనే వస్తాయన్నారు. వంగవీడు వద్ద నిర్మించే జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మరో జాలిముడి ప్రాజెక్ట్ కాకూడదనేదే తమ ఉద్దేశం అన్నారు. కాళేశ్వరం దండగన్న వారికి జవహర్ ప్రాజెక్ట్ దండగ అనిపించడం లేదా, కాళేశ్వరం కమిషన్లు కోసం అయితే వంగవీడు జవహర్ ప్రాజెక్ట్ దేనికోసమని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు నాగేశ్వరరావు, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసరావు, అప్పారావు, ఇక్బాల్, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణాలకు శంకుస్థాపన

గంగమ్మ ఆలయ నిర్మాణానికి..


శంకుస్థాపన చేస్తున్న మల్లు నందిని

ముదిగొండ: మండలంలోని పెద్దమండవలో నూతనంగా నిర్మించనున్న గంగమ్మ తల్లి దేవాలయానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని సోమవారం శంకుస్థాపన చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు నాగేశ్వరరావు, తిరుపతిరావు, వెంకగళరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి..

కొణిజర్ల: మండలంలోని తీగలబంజరలో నూతనంగా నిర్మించనున్న ముత్యాలమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. పురోహితుడు కేతముక్కల సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అంతకు ముందు శంకుతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

సంక్షిప్త సమాచారం

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ

వైరా/ఏన్కూరు: ఢిల్లీలో రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ వైరాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా ఏన్కూరులోని ప్రధాన సెంటర్లో కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీలు నిర్వహించి, కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమాలల్లో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి కట్ల రంగారావు, నాయకులు బొర్రా రాజశేఖర్, దార్ల శేఖర్, హరినాద్, రామారావు, మంజుల, సురేష్, సంతోష్, రంగారావు, నరేందర్, భూక్యాలాలు, ధర్మారావు, నవీన్, చందులాల్, గాలిబ్, చందమామ నర్సింహారావు, సైదులు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, లచ్చిరాం నాయక్, మజీద్ పఠాన్‌ఖాన్ పాల్గొన్నారు

మున్సిపల్ కార్మికులకు అండగా ఉంటాం

కల్లూరు: నూతనంగా ఏర్పడిన కల్లూరు మున్సిపల్ కార్మికులకు ఏఐటీయూసీ అండగా ఉంటుందని ఆ సంఘం జాతీయ సమితి సభ్యుడు, ఖమ్మం నగర కార్పొరేటర్ బీజీ క్లెమెంట్ భరోసా ఇచ్చారు. మున్సిపల్ కార్యాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ జెండాను సోమవారం ఆయన ఆవిష్కరించారు. కార్మిక సంఘ నాయకుడు ఓడల కృష్ణమూర్తి, షేక్ వజీర్‌మియాల అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మీనారాయణ, రామాజంనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, రాంబాబు, దయాకర్, వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యూరియా అందుబాటులో ఉంచాలి


నిరసన చేస్తున్న రైతు సంఘం నాయకులు

వైరారూరల్: రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. సోమవారం మండలంలోని పాలడుగు సొసైటీ కార్యాలయం, గోదాము, వ్యవసాయ కార్యాలయం ఎదుట రైతులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు చలపతిరావు, నర్సయ్య, నాగేశ్వరరావు, మురళి, రామయ్య, ఖాసిం పాల్గొన్నారు.

గోపాలకిషన్‌రావు సేవలు చిరస్మరణీయం

ఎర్రుపాలెం: విద్యావేత్త, ఎస్‌జేకేఎం కళాశాల గౌరవ ప్రిన్సిపాల్ స్వర్గీయ జమలాపురపు గోపాలకిషన్ రావు అందించిన సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ కర్నాటి రామ్మోహన్‌రావు, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. సోమవారం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సంస్మరణ సమావేశంలో.. గోపాల కిషన్‌రావు చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రిటైర్డ్ అధ్యాపకులు లక్ష్మీపతిరావు, ఎస్‌జేకేఎం కళాశాల డైరెక్టర్ సత్యనారయణరెడ్డి, వర్కింగ్ ప్రిన్సిపాల్స్ శ్యామ్‌ప్రసాద్, నాగిరెడ్డి సౌజన్య, స్థానికులు తదితరులున్నారు.

దళితులపై దౌర్జన్యాలు పెరుగుతున్నాయి

తల్లాడ: బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే దళితులపై దాడులు, దౌర్జన్యాలు పెరుగుతున్నాయని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ అన్నారు. సోమవారం తల్లాడలోని దొడ్డా భవనంలో నిర్వహించిన కేవీపీఎస్ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. బీజేపీ మనువాద, మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాన్నారు. అనంతరం కేవీపీఎస్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. కేవీపీఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా కర్లకంటి శ్రీనివాస్, మేడి బిక్షంతో పాటు మరో 10మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు కొలికపోగు సర్వేశ్వరరావు, కోట అశోక్, కేవీపీఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ వద్ద ఆందోళన

చింతకాని: మండలంలోని నాగులవంచ రైల్వేస్టేషన్ వద్ద పాతర్లపాడు, నాగులవంచ రైల్వేకాలనీ గ్రామ ప్రజలు సోమవారం ఆందోళన నిర్వహించారు. ప్రయాణికుల నుంచి ఆదరణ తగ్గిపోతుందనే కారణంతో దక్షిణ మధ్య రైల్వే అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ బి.సునిత నాగులవంచ రైల్వేస్టేషన్‌ను మూసివేస్తున్నట్లు 117 సర్క్యులర్‌ను జారీచేశారు. ప్రయాణికులకు రైలు సేవలు కొనసాగించాలని, లేకపోతే స్టేషన్ చుట్టుపక్కల ఉన్న 10 గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురికావల్సి వస్తుందని తెలిపారు. రైల్వే శాఖాధికారులు తమ నిర్ణయంపై పునరాలోచన చేయాలని కోరారు.

రైతుల నమోదు

బోనకల్: మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో సోమవారం రైతులకు రైతుబీమా నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ పసునూరి వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. రైతులు తమ నమోదును ఈనెల 13లోగా పూర్తిచేయాలని, లేకపోతే రైతుబీమాకు అర్హత ఉండదన్నారు. పలువురు రైతులు తమ ఆధారాలతో దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఏఈఓ రజిత, ఆత్మా కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

చింతకాని: మండలంలోని వందనం గ్రామానికి చెందిన మండల ఐఈఆర్పీ కృష్ణారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మండల విద్యాశాఖ, ఉపాధ్యాయ సంఘాలు రూ.54 వేలు, సీఆర్పీలు రూ.4 వేలు నగదును అందించిన నగదును సోమవారం ఎంఈఓ సలాది రామారావు మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు నాగేశ్వరరావు, రాంబాబు, చెన్నకేశవరెడ్డి, విజయభాస్కర్, శివకుమార్, జమలయ్య, ఐఈఆర్పీ దస్లీ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలి

చింతకాని: బ్యాంక్ సేవలను ప్రతిఒక్క ఖాతాదారుడు వినియోగించుకోవాలని యూనియన్ బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్ హనుమంతరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని రాఘవాపురంలో యూనియన్ బ్యాంక్ బస్వాపురం బ్రాంచ్ ఆధ్వర్యంలో ఖాతాదారులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన.. రైతుల సబ్సిడీ రుణాలు, కేంద్ర బీమా పథకాలను వివరించారు. బ్రాంచ్ డిప్యూటీ మేనేజర్ శివకుమార్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

రావినూతలలో తీజ్ వేడుకలు

బోనకల్: మండలంలోని రావినూతల తూర్పు తండాలో తీజ్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల కార్యదర్శి అజ్మీర గోపి మాట్లాడుతూ.. లంబాడీల ఐక్యతకు నిదర్శనంగా తీజ్ ఉత్సవం ప్రతీకగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో గిరిజనసంఘం నాయకులు రావూరి వెంకటేశ్వర్లు, ఉస్సేన్, రాము తదితరులు పాల్గొన్నారు.